మల్చింగ్ షీట్‌తో బహుళ ప్రయోజనాలు

అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బ తినడంతో రైతులు మల్చింగ్ పద్ధతిపై ఆసక్తి పెంచుకుంటున్నారు. బొప్పాయి, అరటి, కూర గాయలు, దోస, మిరప తదితర పంటలలో మల్చింగ్ విధానంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారులు చెబు తున్నారు. ఈ విధానంలో డ్రిప్ నీటి పారుదల ఉండడంతో అధిక వర్షాలకు, తక్కువ వర్షాల లోనూ మొక్కల పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీంతో రైతులు ఈ పద్ధతిలోనే పంటలు సాగు చేస్తున్నారు.

- కలుపు నివారణ సులభం
- వేరు వ్యవస్థ అభివృద్ధికి అవకాశం


మండలంలో మల్చింగ్ షీట్‌తో పంటల సాగు

మల్చింగ్ షీట్‌పై పండించే పంటలు (ఎకరాల్లో)				
నియోజకవర్గం	దోస	బొప్పాయి	కర్బూజ	అరటి
కోడూరు	2210	3109	1720	3516
రాయచోటి	480	2030	346	58
రాజంపేట	179	445	225	1467

రైల్వేకోడూరు అర్బన్ : నియోజకవర్గంలోని కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాలలోని పలు గ్రామాలలో మల్చింగ్ షీట్ ద్వారా విస్తారంగా అన్నిరకాల పం టలు పండించడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ పద్ధతిలో వ్యవసాయం చేస్తే వర్షాభావ పరిస్థితు లలో నీటిని ఆదా చేయవచ్చనని రైతులు చెబుతు న్నారు. మల్చింగ్ క్రింద డ్రిప్‌పైపు ఉండడంతో మొక్కకు నీరు సమృద్ధిగా అందుతుందని, చెట్టు కిం ద భూమి పొడిగా ఉండి వేరు వ్యవస్థ ఆరోగ్యంగా పెరుగుతుందని చెబుతున్నారు. కలుపును సులభం గా నివారించడమేగాక, డ్రిప్ ద్వారా వేసిన ఎరు వులు మొక్కలకు బాగా అందుతాయని, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటోందని చెబుతున్నారు.

కొత్త ప్రభుత్వంలో రాయితీలకు మంగళం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మల్చింగ్ విధానంలో సాగుకు రాయితీ ఇవ్వడం లేదు. నిధులు కేటాయించకుండా రైతులకు అందాల్సిన పథకాలకు మంగళం పాడుతున్నారు. ఈ ఖరీఫ్‌లో రైతులు ఎక్కువగా దోస, కర్బూజ, బొప్పాయి, అరటి పంట లను మల్చింగ్ షీట్‌పై పండించడానికి ఆసక్తి చూపు తున్నారు. ప్రభుత్వ రాయితీలు అందుబాటులో లేక పోవడంతో పెట్టుబడి ఖర్చు పెరుగుతుందని పేద రైతులు నిరుత్సాహపడుతున్నారు. ఉద్యానశాఖ ద్వారా సబ్సిడీ కేటాయిస్తే రైతులకు ఎంతో ప్రయో జనకరంగా ఉంటుంది. జిల్లాలో వేలాది ఎకరాలలో దోశ, కర్బూజ, అరటి, బొప్పాయి, తదితర పంటలు మల్చింగ్ షీట్‌పై సాగు చేస్తుండడడంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల రైతులకు వివిధ రాయితీలిచ్చి ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వం ఈ రాయితీ లకు మంగళం పాడింది.

కలుపు తీయాలనే బెడద లేదు



కొంత కాలంగా మల్చింగ్ షీట్ ద్వారా దోస, కర్బూజ పండిస్తున్నా. రెండో పంటగా బొప్పాయి, ఇప్పుడు అరటి, కర్బూజ రెండూ వేశాను. మల్చిం గ్ షీట్‌తో ముఖ్యంగా కలుపు తీయాలనే బెడద వుండదు. దీనివల్ల కూలీల భారం తగ్గుతుంది.

-కంభం వాసుదేవ రెడ్డి, రైతు, కోడూరు మండలం

మల్చింగ్ పద్ధతితో ప్రయోజనం



మల్చింగ్ షీట్ పద్ధతిలో పంటలు పండించడంతో నాణ్యత పెరుగుతుంది. నీటి ఎద్దడి తట్టుకొని సా గు చేసుకోవచ్చు, వేరు వ్యవస్త బాగుంది. కలుపు తక్కువగా ఉండడంతో తెగుళ్లు తక్కువగా వస్తా యి. రైతులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయి.

- వెంకటభాస్కర్, ఉద్యాన అధికారి, కోడూరు మండలం

క్లుప్తంగా

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

సుండుపల్లె : బాలికల సంరక్షణ, చట్టాలు, నిబంధనలపై విద్యార్థులకు అవగాహన ఉం డాలని మండల విద్యాశాఖ అధికారి-2 రవీం ద్రనాయక్ అన్నారు. మండలంలోని సుండు పల్లె, రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లల విద్యార్థులకు శనివారం వివిధ చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలికల సంరక్షణ చట్టాలు, పోక్సో చట్టం, లైం గిక నేరాల నుండి ఎలా రక్షణ కల్పించబడుతుం దో వివరించారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటలో పాఠశాలల విద్యే కీలకమని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన బోధన చేయాలని సూచిం చారు. బాలల హక్కుల సంరక్షణలో జువైనైల్ చట్టం 2015, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాక్సర్‌కు సన్మానం


జగదీష్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నందలూరు : అంతర్జాతీయ బాక్సింగ్ పోటీ లలో బంగారు పతకం సాధించిన నందలూరు వీఆర్‌ఓ మండ్ల జగదీష్‌ను తహసీల్దారు అమరే శ్వరి, సిబ్బంది శనివారం ఘనంగా సత్కరిం చారు. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె గ్రామానికి చెందిన జగదీష్ జులై 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ నేపాల్‌లో జరిగిన ఇన్విటేషన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2025 పోటీలలో 72 నుంచి 75 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భం గా జగదీష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించి దేశ కీర్తి ప్రతిష్ఠతను పెంపొందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సీల్దార్ మోహన్, ఆర్‌ఐ సుశీల్, వీఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

సిద్దవటం : మండలంలోని పెన్నానదీ పరివాహ ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా చేసినా, ప్రభుత్వ డీకేటీ స్థలాలను ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని సిద్దవటం తహసీల్దారు తిరుమలబాబు అన్నారు. సిద్దవటం తహసీ ల్దారు కార్యాలయంలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ కొంతమంది ఇసుక డం పింగ్ చేసినట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, నిఘా వేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేసుకోవాలన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

లక్కిరెడ్డిపల్లి : రాయచోటి-వేంపల్లి రహదారి మార్గంలోని మర్రిచెట్టు వద్ద వెలసిన లక్ష్మీ నర సింహస్వామి ఆలయంలో అర్చకులు వెంకట నారాయణశాస్త్రి శనివారం స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. చాగలగుట్టపల్లి వద్ద వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావ ణమాసం రెండో శనివారం కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేశారు. దాతల సహకారంతో స్థానికులు అన్నదానం చేశారు. రామాపురం రోడ్డు మార్గంలోని గద్దగుండ్ల రాచపల్లి సమీ పంలోని నామాలగుట్టపై వెలసిన వేంకటేశ్వ రస్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆల యాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామిని పట్టువస్త్రాలతో అలంకరించి భక్తు లకు దర్శనం కల్పించారు. అలాగే రెడ్డివారిప ల్లి రోడ్డు మార్గంలోని విశ్వభారతి హైస్కూల్ సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి ఆల యంలో అర్చకులు హరి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతులకు అన్నదాత సుఖీభవ

రాజంపేట రూరల్ : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు చేయూత అందిస్తు న్నట్లు టీడీపీ రాజంపేట పార్లమెంటరీ ఇన్ చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజే శారు. మండలంలోని తాళ్లపాకలో శనివారం అన్నదాత సుఖీభవ, సీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేకే.చౌదరి, భీమిలినేని చిట్టిబాబు, తహసీ ల్దారు పీర్‌మున్నీ, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో లాభసాటి వ్యవసాయం


రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారిణి సింధూరి

గాలివీడు : మామిడి కోతల అనంతరం యాజ మాన్య పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేయడం లాభదాయకమని వ్యవసాయాధికారిణి సింధూరి తెలిపారు. మండలంలోని సీసీ.పల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లి రైతులతో కలిసి శనివారం ఆమె మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాదిలో కేవలం ఒక్కసారి మాత్రమే పంటనిచ్చే మామిడిలో మంచి దిగుబడి పొందాలంటే కాయలు కోసినప్పటి నుంచే తోటల్లో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిర్వహణలో భాగంగా కొమ్మల కత్తిరింపు, ఎరువులు వాడకం, మందుల పిచికారీ తదితర విషయాలపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపల వేటకు వెళ్తే చర్యలు


మత్స్యకారులతో మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

నందలూరు : అన్నమయ్య జిల్లా సోమశిల వెనుక జలాల యందు చేపల అక్రమ వేటకు వెళ్లే వారిపై చర్యలు తప్పవని మత్స్య శాఖ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. జూలై 30న సాక్షిలో ప్రచురితమైన కథ నానికి అధికారులు స్పందించారు. శనివారం సోమశిల వెనుక జలాల వద్ద టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి మత్స్యశాఖ అధికారులు వేట చేయనివ్వకుండా నిషే ధించినప్పటికీ కొందరు కొనసాగిస్తున్నారని అన్నారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదులు అందడంతో స్పందించి క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయమని టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనిఖీలలో భాగంగా మత్స్యకారులకు ఈ నెల 31వ తేదీ వరకు చేపల వేట చేయరాదని, అక్కడ అన్నీ ఖాళీ చేసి వెళ్లిపో వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి ప్రసాద్‌నాయక్, కానిస్టేబుల్ చెన్నయ్య పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఓబులవారిపల్లె : మండలంలోని పాలిటెక్నిక్ కళాశా లలో ఖాళీ సీట్ల భర్తీకి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ దేవరాజ్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ డిప్లొమా ప్రథమ సంవత్సరం కోర్సులో ఖాళీలు ఉన్నాయని, ఈ నెల 5వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపారు. 2025లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒరిజి నల్ సర్టిఫికెట్లతోపాటు ఫీజు అదే రోజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసింది


బాబు మోసాన్ని ప్రజలకు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

ఒంటిమిట్ట : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేశారని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నడింపల్లి గ్రామం లో శనివారం ఆయన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాల హామీ పేరుతో రాష్ట్ర ప్రజలను ఎలా మోసం చేశారో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఆకేపాటి మాట్లాడుతూ.. సంక్షేమ పథకా లను అమలు చేసి ఇచ్చిన మాటపై నిలబడిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలోని పేదలు సస్య శ్యామలంగా జీవించారన్నారు. మళ్లీ ఆ పాలన రావా లంటే 2029 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభు త్వాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, టక్కోలి శివారెడ్డి, పోలి నరసింహారెడ్డి, నాయకులు మల్లేశ్వర రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించి చరిత్ర తిరగరాయండి


ఇరగంరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైఎస్సా ర్‌సీపీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని గెలిపించి 14ఏళ్లుగా ఉన్న చరిత్రను తిరగ రాయాలని అన్నమయ్య జిల్లా వైఎ స్సార్‌సీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి కోరారు. మండలంలోని కొండమాచుప ల్లి, చెర్లోపల్లి, నడింపల్లి గ్రామాలలో అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆయనతోపాటు పాల్గొని ఇంటిం టా ప్రచారాన్ని నిర్వహించారు. తమ విలువైన ఓటు వేసి, వేయించి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఆకేపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తిచేసుకున్నా ప్రజ లకు సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేదన్నారు. వారి వైఫల్యాన్ని వ్యతిరేకించేలా ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి వారికి ప్రజలు బుద్ధిచెప్పాల న్నారు. ఈ ఎన్నికల్లో వచ్చే ఫలితాలే 2029 ఎన్నికలను నిర్ణయిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సా ర్‌సీపీ అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి, ఆకేపాటి వేణుగోపా ల్‌రెడ్డి, కూండ్ల ఓబుల్‌రెడ్డి, మేరువ శివనారాయణ, దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, పోలి నరసింహారెడ్డి, పన్నెల చంద్ర, చేపూరి ఓబయ్య, జాకీర్ హుసేన్, మేక పాటి నందకిశోర్‌రెడ్డి, ఇరగంరెడ్డి శ్రీకర్‌రెడ్డి, కొత్తపల్లి రవి, పాలెం పాండురంగారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చామా సుబ్బా రెడ్డి, మాధవరెడ్డి, రవి రాజు, రవిరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, వెం కటేష్ రెడ్డి, పోతిరెడ్డి దశరథరామిరెడ్డి, ఎం.ఎస్ వెంకటే శ్వర్లు, లక్షుమయ్య, క్రిష్ణమోహన్, అవ్వారు సుబ్బ రాయుడు, శ్రీకాంత్, యానాదయ్య పాల్గొన్నారు.

శ్రావణ మాసం.. శుభప్రదం

రాయచోటి జగదాంబసెంటర్ : రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఆంజనేయస్వామి ఆల యాల్లో శనివారం శ్రావణ మాస పూజలు వైభ వంగా నిర్వహించారు. కొత్తపేట గ్రూప్ థియే టర్స్ వద్ద వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామి, బ్రాహ్మణవీధిలో వెలసిన ఆంజనేయ స్వామి, మాసాపేటలోని గంద్రాంజనేయ స్వామి, సుండుపల్లె రోడ్డు మార్గంలోని ఆంజ నేయస్వామి ఆలయాల్లో మూలవిరాట్‌ను పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరిం చారు. అర్చకులు సింధూర పూజ, ఆకుపూజ తదితర క్రతువులను నిర్వహించగా సమీప ప్రాంతాల భక్తులు పాల్గొని తిలకించారు.

ఆంజనేయస్వామికి ఆకుపూజ

చిన్నమండెం : మండల పరిధిలోని పలు ఆంజ నేయస్వామి ఆలయాలలో శ్రావణ మాసం పూజలు వైభవంగా నిర్వహించారు. ఆంజ నేయస్వామి మూలవిరాట్ మూర్తులను పలుర కాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆకుపూజ, సింధూర పూజలను అర్చకులు నిర్వహించారు. సమీప ప్రాంతాల భక్తులు పలువురు స్వామివార్లను దర్శించు కోగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

హనుమంతుడికి అభిషేకం

సిద్దవటం : మండలంలోని కమ్మపాలెం, భాక రాపేట, కనుమలోపల్లి గ్రామాల్లో వెలసిన ఆం జనేయ స్వామి ఆలయాల్లో శనివారం పూజలు నిర్వహించారు. పూజారి పిచ్చయ్య మాట్లా డుతూ స్వామికి ఉదయం అభిషేకం చేసి అలంకరించారు. గణపతిపూజ, పుణ్యాహవచ నం, ఆకుపూజ, అర్చన, మంత్రపుష్పం, మహా మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించకొని, కాయ, కర్పూరా లను సమర్పించి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పోటెత్తిన ఆలయాలు

గాలివీడు : శ్రావణ మాసం రెండో శనివారం మండలంలోని దేవాలయాలు కిటకిటలా డాయి. పెద్దూరు బ్రాహ్మణవీధి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు రంగనా యకులు, గండిమడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయం, గేటు రామాలయంలో వేద పండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో, తెల్లవారు జామునే మూల విరాట్‌కు పూజలు చేసి అలంకరించారు. స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పెద్దూరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి సాయం కాలం వరకూ భక్తులకు అన్నదానం చేశారు.

శ్రావణ మాస పూజలు

సంబేపల్లె : మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలల్లో శ్రావణ శనివారం పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. శెట్టిపల్లె, గుట్టపల్లె, సంబేపల్లె, నారాయణరెడ్డిపల్లె, దుద్యాల, మోటకట్ల, రౌతుకుంట, దేవపట్ల, ఎస్.సోమవరం, గున్నికుంట్ల, గురిగింజకుం ట, దుద్యాల, పిఎస్‌కాలనీ తదితర గ్రామా లలో భక్తులు స్వామిని అభిషేకించి అర్చన చేశారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భక్తులకు అన్నదానం

రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరి ధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో శని వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో స్వామికి పూజలు నిర్వహిచి ప్రత్యేకంగా అలంకరించారు. అనం తరం రాయచోటి మాసాపేటకు చెందిన తరుగు పరమేశ్వర ఆధ్వర్యంలో 500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తి శ్రద్ధలతో పూజలు

వీరబల్లి : శ్రావణ శనివారం సందర్భంగా నాగూర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, మాధాసహదేవ రెడ్డి సహకారంతో పుల్లగూర గండి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నదానం చేశారు. వీరమల్లి, వం గమల్ల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకు న్నారు. అనంతరం భజన నిర్వహించారు.


రాయచోటిలో ప్రసన్న ఆంజనేయస్వామి


సంబేపల్లెలో వీరాంజనేయస్వామి


చిన్నమండెంలో ఆంజనేయుడు


పెద్దూరులో వేంకటేశ్వరస్వామి


కమ్మపాలెంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


రాయచోటి: అన్నదానం చేస్తున్న భక్తులు


వీరబల్లిలో అన్నదానం చేస్తున్న భక్తులు

మహిళామణులకు అండగా నిలుద్దాం


చంటి పిల్లలకు పాలిచ్చే గది వద్ద సీడీపీఓ సునంద, డిపో మేనేజర్ రమణయ్య తదితరులు

రాజంపేట రూరల్ : మహిళామణులకు చేయూత ఇచ్చి అండగా నిలుద్దామని సీడీపీఓ సునంద పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవర ణలో చంటిపిల్లలకు పాలిచ్చే గదిని డిపో మేనేజర్ రమణయ్యతో కలిసి సీడీపీఓ శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీడీపీఓ సునంద మాట్లాడుతూ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిపో మేనేజర్ గుండాల రమణయ్య సహకారంతో గది ఏర్పాటు చేశారన్నారు. పాలిచ్చే తల్లులకు ప్రైవసీ కల్పించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఈ గదిని చంటి పిల్లల తల్లులు, బాలింతలు విని యోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నిర్మలమ్మ, సుబ్బ లక్ష్మమ్మ తోపాటు సిబ్బంది, పాల్గొన్నారు.

అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో సీట్ల భర్తీ

మదనపల్లె సిటీ : మదనపల్లె పట్టణ సమీపంలోని చం ద్రకాలనీలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలి కల పాఠశాలలో వివిధ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ మల్లీశ్వరి తెలిపారు. ఇం దులో 5వ తరగతిలో ఎస్సీ విభాగంలో 22 సీట్లు, 9వ తరగతిలో బిసిలో ఒక సీటు, ఎస్సి విభాగంలో నాలుగు సీట్లు ఉన్నాయన్నారు. వీటికి అర్హతగల విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీటు కావాల్సిన వారు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు,ఆధార్‌లతో నేరుగా పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ఘన నివాళి


నివాళులర్పిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : బాలిరెడ్డిపల్లి వైఎస్సా ర్‌సీపీ నాయకులు బాబురెడ్డి తల్లి శని వారం అనారోగ్యంతో మృతిచెందారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరముట్ల శ్రీనివాసులు ఆమె మృతదే హాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పి ంచారు. అలాగే అనంతరాజుపేట వైఎ స్సార్‌సీపీ సీనియర్ నాయకులు దివం గత సలాం సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో హేమనవర్మ, రామిరెడ్డి ధ్వజారెడ్డి, తల్లెం భరత్ కుమా ర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

11వ తరగతిలో చేరడానికి దరఖాస్తు చేసుకోండి

మదనపల్లె సిటీ : మదనపల్లె సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి 11వతరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ గీత తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పాసైన విద్యార్థులు ఈనెల 10వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు www.navodaya.gov.in అనే వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని తదుపరి పూర్తి చేసిన దరఖాస్తును విద్యాలయ మెయిల్ ఐడీ jnvcexamdept2023@gmail.comకి లేదా కార్యాల యంనకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తును సమర్పించాలన్నారు.